www.nagaranijam.com

PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com  అక్షరనిజం నగరనిజం  తెలుగు దిన పత్రిక

NN TV TELANGANA నగర నిజం

| సంపుటి : 14 | సంచిక : 5 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 29,ఆదివారం,మార్చి 2026 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 14 | Issue : 5 | Rangareddy | Editor : Yela Purushotham | 29,Sunday,March,2026 | Pages : 4+ | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## అక్రిడిటేషన్ లేని జర్నలిస్టులకు అనుమతి నిరాకరణ

### మున్సిపల్ అధికారుల తీరుపై నిప్పులు చెరిగిన పాత్రికేయులు!

నగరనిజం, మార్చి 28,సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలో జర్నలిస్టుల పట్ల మున్సిపల్ అధికారులు అనుసరిస్తున్న తీరు ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మున్సిపల్ బడ్జెట్ సమావేశానికి కేవలం అక్రిడిటేషన్ ఉన్న వారికే అనుమతి ఉంటుందని, ఇతరులకు ప్రవేశం లేదని అధికారులు స్పష్టం చేయడంపై నాన్-అక్రిడిటేషన్ వర్కింగ్ జర్నలిస్టులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శనివారం పటాన్‌చెరులో ఏర్పాటు చేసిన సమావేశంలో పాత్రికేయుడు విజయ్ కుమార్ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు.

**కేంద్రం గుర్తిస్తుంటే.. రాష్ట్రం ఎందుకు విస్మరిస్తోంది?**

యూట్యూబ్ ఛానళ్లు, డిజిటల్ మీడియా , పీడీఎఫ్ పేపర్లకు కేంద్ర ప్రభుత్వం అధికారికంగా అనుమతులు ఇస్తుంటే, క్షేత్రస్థాయిలో పని చేసే జర్నలిస్టులను రాష్ట్ర అధికారులు ఏ ప్రాతిపదికన అడ్డుకుంటారని జర్నలిస్టులు ప్రశ్నించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు వెలికితీస్తూ, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తున్న తమను అవమానించడం తగదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

**రేవంత్ సర్కార్‌లో జర్నలిస్టులకు అవమానం**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో నాన్-అక్రిడిటేషన్ జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని పాత్రికేయులు ఆరోపించారు. నిరంతరం వాస్తవాలను బయటపెడుతూ, ప్రజల పక్షాన నిలబడే జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూడటం సరికాదన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియాను ఇలా వివక్షకు గురి చేయడం ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టు అని వారు విమర్శించారు.

**ప్రభుత్వ మొండి వైఖరి వీడాలి: విజయ్ కుమార్ డిమాండ్**

పటాన్‌చెరు పాత్రికేయులు విజయ్ కుమార్ మాట్లాడుతూ.."అక్రిడిటేషన్ లేదనే సాకుతో సమాచారాన్ని దాచడం సమంజసం కాదనీ ప్రతి జర్నలిస్టు ప్రజా సమస్యల పరిష్కారం కోసమే పనిచేస్తున్నారని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తన మొండి వైఖరిని విడనాడి వెంటనే నాన్-అక్రిడిటేషన్ జర్నలిస్టులకు



పాత్రికేయుడు విజయ్ కుమార్

కూడా అధికారిక కార్యక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని అందించాలనీ, మరియు సమావేశాలకు అనుమతించాలని లేనిపక్షంలో వర్కింగ్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో త్వరలోనే అసెంబ్లీ మరియు కలెక్టర్ ముట్టడి చేస్తామని పటాన్చెరు పాత్రికేయులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని పలువురు నాన్అక్రిడిటేషన్ జర్నలిస్టులు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

# నగరనిజం జిల్లా అనుబంధం

## ఔటర్‌పై అగ్నికి ఆహుతి అయిన కారు

**కిందకు దూకి ప్రాణాలు కాపాడుకున్న డ్రైవర్**

**పెద్ద గోల్కొండ వద్ద ఘటన**

**నాగారం నుండి శంషాబాద్ కు వస్తుండగా కారులో చెలరేగిన మంటలు**





రాజేంద్రనగర్, మార్చి 28(నగరనిజం ప్రతినిధి):శంషాబాద్ పరిధిలోని పెద్ద గోల్కొండ వద్ద ఔటర్ రింగ్ రోడ్ పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ కారు అగ్నికి ఆహుతి అయ్యింది. అయితే అదృష్టవశాత్తు కారులో ఉన్న డ్రైవర్ కిందకు దిగి పోవడంతో ప్రాణ నష్టం తప్పింది. మహేశ్వరం మండలంలోని నాగారం నుండి ఔటర్ రింగ్ రోడ్డు మీదుగా శంషాబాద్ కు వస్తుండగా శుక్రవారం రాత్రి ఈ ప్రమాదం చోటుచేసుకుంది. శంషాబాద్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి కథనం ప్రకారం..... నాగారం నందిపల్లి గ్రామానికి చెందిన రఫిక్ (40) అనే వ్యక్తి శుక్రవారం రాత్రి తన పోలో కారు ( హెచ్ఆర్ 31, కె 6779) లో ఇంటి నుండి ఔటర్ రింగ్ రోడ్డు మీదుగా శంషాబాద్ వైపు బయలుదేరాడు. అయితే పెద్ద గోల్కొండ అవుటర్ రింగ్ రోడ్డు వద్దకు చేరుకోగానే ఉన్నట్లుండి కారు ఇంజన్ లో నుండి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో మంటలను గమనించిన డ్రైవర్ రఫిక్ కిందకు దిగి ప్రాణాలు కాపాడుకున్నాడు. ఆ తర్వాత క్షణాల వ్యవధిలో మంటలు వ్యాపించి కారు పూర్తిగా దగ్ధం అయిపోయింది. సమాచారం అందుకున్న వెంటనే ఔటర్ రింగ్ రోడ్డు పెట్రోలింగ్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న శంషాబాద్ పోలీసులు.... అగ్నిమాపక సిబ్బందిని రప్పించి మంటలు అర్పి వేయించారు. కానీ అప్పటికి ఆలస్యం కావడంతో కారు పూర్తిగా కాలి బూడిదైపోయింది. అగ్ని ప్రమాదం నేపథ్యంలో ఔటర్ రింగ్ రోడ్డుపై కొద్దిసేపు భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. అయితే డ్రైవర్ రఫిక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరేందర్ రెడ్డి ప్రకటించారు.

## ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో రూ.50 వేల విరాళం అందజేసిన మాద్రి పృథ్వీరాజ్



నగర నిజం మార్చి 28 సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు, జేపీ కాలనీ పరిధిలోని ఏపీఆర్ లగ్జూరియా విల్లాస్‌లో విశాలక్ష్మీ సమేత కాశీ విశ్వనాథ స్వామి, సీత సమేత కోదండ రామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా మాద్రి పృథ్వీరాజ్ ఆలయానికి తన వంతు సహాయంగా రూ.50 వేల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ, భారతీయ సంస్కృతిలో ఆలయాలు ఆధ్యాత్మిక చైతన్యానికి, సాంప్రదాయ పరిరక్షణకు మరియు సామాజిక ఐక్యతకు కేంద్ర బిందువులుగా నిలుస్తాయని అన్నారు. ఇటువంటి పవిత్ర కార్యక్రమాలలో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆలయాలు ప్రజల్లో ధార్మిక భావాలను పెంపొందించడమే కాకుండా సమాజంలో శాంతి, సౌహార్ద వాతావరణాన్ని నెలకొల్పడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు తన సహకారం కొనసాగుతుందని, సమాజంలోని ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు వచ్చి ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాద్రి పృథ్వీరాజ్‌ను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బలరాజ్, సునీల్ మిట్టల్, కళ్యాణ్, మధు, వినోద్, సందీప్, ప్రభాకర్, దిలీప్, నర్సింగ్, నిర్మల్ తదితరులు, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు మరియు యువసంఘ సభ్యులు పాల్గొన్నారు.

## వేములకొండలో 'ప్రజా పాలన' మెగా హెల్త్ క్యాంప్

**గ్రామస్తుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ: సర్పంచ్ ఏర్పుల వెంకటేశం సర్పంచ్ అంబటి సాయికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ**






వలిగొండ,మార్చి,28,(నగరనిజం) : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వేములకొండ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన' కార్యక్రమంలో భాగంగా శనివారం భారీ మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఏర్పుల వెంకటేశం మరియు గ్రామ పంచాయతీ పాలకవర్గం పర్యవేక్షణలో, జిల్లా వైద్య బృందం ఆధ్వర్యంలో ఈ శిబిరం అత్యంత విజయవంతంగా కొనసాగుతోంది.వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి: సర్పంచ్ ఏర్పుల వెంకటేశంఈ సందర్భంగా సర్పంచ్ ఏర్పుల వెంకటేశం, ఉప సర్పంచ్ అంబటి సాయి మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి (ఐవీనూ) వేణు మేడం మీడియాను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిందని వారు తెలిపారు. సాయంత్రం 5 గంటల వరకు వైద్యులు అందుబాటులో ఉంటారని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు."ప్రజా పాలన అంటే ప్రజల గడప వద్దకే సేవలను తీసుకురావడం. ఈ హెల్త్ క్యాంప్ ద్వారా గ్రామంలోని నిరుపేదలకు మెరుగైన వైద్య పరీక్షలు అందుతున్నాయి."ఏర్పుల వెంకటేశం, సర్పంచ్.ముఖ్య అతిథులు మరియు పాల్గొన్న వారు:ఈ వైద్య శిబిరంలో జిల్లా స్థాయి నాయకులు మరియు గ్రామ పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు: పులిపలుపుల రాములు గౌడ్, ఎస్.కే. రసూల్, కాడిగళ్ల లింగయ్య.ప్రజా ప్రతినిధులు: ఉప సర్పంచ్ అంబటి సాయికుమార్, మాజీ సర్పంచులు, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు.వైద్య బృందం: జిల్లా వైద్య ఆరోగ్య సిబ్బంది మరియు పల్లె దవాఖాన సిబ్బంది.గ్రామస్తులకు బీపీ, షుగర్ వంటి సాధారణ పరీక్షలతో పాటు, వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. స్థానిక నాయకులు మరియు ప్రజల సమక్షంలో ఈ కార్యక్రమం పండుగలా సాగుతోంది.

## జిల్లాలో వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ కొరత లేదు




రంగారెడ్డి, 29 మార్చి, (నగర నిజం) : జిల్లాలో వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ సరఫరాలో ఎలాంటి కొరత లేదని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. ప్రజలు అనవసర ఆందోళనకు గురికాకుండా ప్రశాంతంగా ఉండాలని సూచించారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ సమావేశ మందిరంలో సివిల్ సప్లై అధికారులు, గ్యాస్ ఏజెన్సీలు, పెట్రోల్ బంకుల నిర్వహకులతో గ్యాస్, పెట్రోల్, డీజిల్ సరఫరా, వినియోగంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్యాస్ సరఫరాకు ఎటువంటి అంతరాయం లేదని, తగినంత నిల్వలు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. ప్రజలు అవసరాన్ని బట్టి మాత్రమే గ్యాస్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు. అవసరం లేకుండా తరచూ బుకింగ్‌లు చేయడం వల్ల సరఫరా వ్యవస్థపై ఒత్తిడి పెరుగుతుందని తెలిపారు. బుకింగ్ చేసిన సిలిండర్లను ఏజెన్సీలు నేరుగా వినియోగదారుల ఇళ్ల వద్దకే సరఫరా చేస్తాయని చెప్పారు. గ్యాస్ ఏజెన్సీలు లేదా గోదాముల వద్దకు వెళ్లి వేచి ఉండాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. జిల్లాలో పెట్రోల్, డీజిల్ నిల్వలు కూడా సమృద్ధిగా ఉన్నాయని తెలిపారు. ప్రజలు పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరడం, అధిక మోతాదులో ఇళ్లలో నిల్వ చేసుకోవడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. ఇలాంటి చర్యలు ప్రమాదాలకు దారితీసే అవకాశముందని పేర్కొన్నారు. పెట్రోల్ బంకుల నిర్వాహకులు వాహనాల్లో మాత్రమే ఇంధనం నింపాలని, కెన్లు, బాటిల్స్‌లో ఇవ్వకూడదని సూచించారు. పాఠశాలలు, ఆసుపత్రులకు సంబంధించిన వాహనాలకు సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని ఆదేశించారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ సరఫరా సాధారణంగా కొనసాగుతోందని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా ప్రజలకు మరోసారి విజ్ఞప్తి చేస్తూ సరఫరా నిరంతరంగా కొనసాగుతున్నందున ఎటువంటి ఆందోళన అవసరం లేదని తెలిపారు. అపోహలు, వదంతులను నమ్మకుండా ప్రశాంతంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి, జిల్లా సివిల్ సప్లై అధికారి వనజాత, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు రామేశ్వరి దేవి, కేషు రామ్, వ్యవసాయ శాఖ అధికారి ఉషా, గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు, పెట్రోల్ బంకుల నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఆదర్శ గ్రామపంచాయతీలుగా

## తీర్చిదిద్దే దిశగా ప్రజా ప్రతినిధులు పనిచేయాలి

**గ్రామపంచాయతీల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం**

**గ్రామాలు అభివృద్ధి చెందుతూనే దేశం అభివృద్ధి చెందుతుంది**

**సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేసే బాధ్యత ప్రజాప్రతినిధులదే**

**జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**




వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 28 నగర నిజం : వికారాబాద్ జిల్లాలో ఆదర్శ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దే దిశగా ప్రజా ప్రతినిధులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సూచించారు. ఐదు రోజులపాటు మాడుగుల్ చిట్టంపల్లి డిపిఆర్సి భవనంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శనివారం ముగింపు కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ సర్పంచ్ లను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర అతి కీలకమైనదన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ చెప్పిన విధంగా గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి చెందినట్లని అన్న విషయాన్ని మనం గుర్తించాలని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమ పథకాలు ప్రజలకు చేరవేసే బాధ్యత ప్రజాప్రతినిధులదేనని కలెక్టర్ అన్నారు. పంచాయతీరాజ్ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తూ గ్రామపంచాయతీల ఆర్థిక బలోపేతానికి కృషి చేయాలి అన్నారు. ఇంటి పన్నులు, వ్యాపార దుకాణాల పన్నులతో పాటు ఇతర ఆదాయ వనరులను సమకూర్చుకుంటూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సర్పంచులకు సూచించారు. గ్రామపంచాయతీ ఆర్థిక వనరులను పెంపొందించుకున్నట్లయితే సీసీ రోడ్లు, పారిశుధ్య పనులు, నీటి సమస్య లేకుండా చేయవచ్చునని కలెక్టర్ తెలిపారు. విబి జి రాంజీ (జాతీయ ఉపాధి హామీ) ద్వారా అంగన్వాడి, గ్రామపంచాయతీ లలో ఉన్న సమస్యలు కూడా పరిష్కరించుకోవచ్చునని కలెక్టర్ తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎక్కడైనా నీటి సమస్య ఉంటే మోటార్లను మంజూరు చేసి నీటి సమస్య రాకుండా చూస్తామని అదేవిధంగా మిషన్ భగీరథ పనుల నిమిత్తం రవాణా సౌకర్యం కూడా కల్పించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.గ్రామాల్లో సామాజిక కార్యక్రమాలపై ప్రజా ప్రతినిధులు దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. బాల్య వివాహాలు, సామాజిక రుగ్మతలు, రోడ్ల ప్రమాదాలు వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రజా ప్రతినిధులు పాఠశాలలు, అంగన్వాడీల నిర్వహణను బాధ్యతగా తీసుకొని పాఠశాలల్లో డ్రాప్ అవుట్ ను తగ్గించే విధంగా చూడాలని, అంగన్వాడీలో సామ్ మామ్ పిల్లలను గుర్తించి పోషక ఆహారం అందే విధంగా తరచుగా పర్యవేక్షిస్తూ ఉండాలని కలెక్టర్ సర్పంచులకు సూచించారు. ప్రజా పాలన ప్రగతి అమలు కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2వ తేదీన తప్పనిసరిగా ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటీలలో భాగంగా రైతుబంధు, రైతు బీమా, ఇందిరమ్మ ఇల్లు, సన్న బియ్యం, రేషన్ కార్డుల పంపిణీ తదితర అంశాలను చర్చించి అందరి సహకారం తీసుకొని ప్రజా సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ సమావేశాలు నిర్వహించే క్రమంలో లేఅవుట్లు, భవన నిర్మాణ అనుమతులు తదితర అంశాలపై చర్చించి ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ ఉండాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సర్పంచులకు శిక్షణ ధృవీకరణ పత్రం అందించడం జరిగింది.శిక్షణ ముగింపు కార్యక్రమంలో జెడ్పి సీఈవో సుధీర్, డిపిఓ జయసుధ, శిక్షణ కార్యక్రమ మాస్టర్ ట్రైనీలు (ఎంపీడీవోలు) వినయ్ కుమార్, రాములు తదితరులు పాల్గొన్నారు.





# వరి ధాన్య సేకరణలో లక్ష్యాలను అధిగమించాలి

**జిల్లాలో 129 వరి ధాన్య సేకరణ కేంద్రాల ఏర్పాటు**

**జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వరి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 28 నగర నిజం : వికారాబాద్ జిల్లాలో రబీ సీజన్ కు సంబంధించి వరి ధాన్య సేకరణలో లక్ష్యాలను అధిగమించాలని జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వరి అధికారులకు సూచించారు.శనివారం కలెక్టరేటులోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో రబీ సీజన్ కు సంబంధించి వరి ధాన్యం సేకరణకై సంబంధిత అధికారులతో కార్యాచరణ ప్రణాళికపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రబీ సీజన్ సంబంధించి వరి ధాన్య సేకరణకు ఏర్పాట్లు చేపట్టాలన్నారు. రబీ 2025-26 వరి ధాన్య సేకరణలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. జిల్లాలోని 129 వరి ధాన్యం సేకరణ కేంద్రాలను సంబంధిత అధికారులు సందర్శించి మౌలిక సదుపాయాల కల్పనకై చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి వరి ధాన్య సేకరణ సజావుగా జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలని ఆమె తెలిపారు. వివిధ ఏజెన్సీల ద్వారా లక్ష మెట్రిక్ టన్నుల దొడ్డు రకం వరి ధాన్యం, పదివేల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యాన్ని సేకరించే దిశగా అధికారులు పనిచేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రాములు నాయక్, జిల్లా అదనపు జిల్లా పౌరసరఫరాల అధికారి సుదర్శన్, జిల్లా మేనేజర్ మోహన్ కృష్ణ, జిల్లా రవాణా అధికారి వెంకట్ రెడ్డి, డి సి ఎం ఎస్ బిజినెస్ మేనేజర్ వెంకట రమణారెడ్డి, డిప్యూటీ డిఆర్డిఏ నరసింహులు, రవాణా కాంట్రాక్టర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల స్కాలర్ షిప్ దరఖాస్తుల గడువు పెంపు

**జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి పి.కమలాకర్ రెడ్డి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 28 నగర నిజం:ఈ నెల 31.03.2026 తో ముగియనున్నవిద్యార్థిని విద్యార్థుల స్కాలర్ షిప్ దరఖాస్తు గడువును,పూర్తి స్థాయిలో దరఖాస్తులు చేసుకోనందున రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్ షిప్ దరఖాస్తు తేదిని 20.04.2026 వరకు పొడగించడం జరిగింది, అందువలన వికారాబాద్ జిల్లాకు చెందిన అర్హులైన యస్ సి, యస్ టి, బి సి మరియు మైనారిటీ విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని మరియు అన్ని ప్రభుత్వ,ప్రైవేటు మరియు ఎయిడెడ్ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు ఇట్టి విషయం పట్ల అవగాహన కల్పించాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి పి.కమలాకర్ రెడ్డి తెలిపారు. స్కాలర్ షిప్ దరఖాస్తు నందు ఎవైన సాంకేతిక సమస్యలు తలేత్తిన లేదా పూర్తి వివరాలకు సమీకృత కలెక్టర్ భవనం నందు గల సంభందిత యస్ సి,యస్ టి, బిసి మరియు మైనారిటీ శాఖల కార్యాలయాలను సంప్రదించగలరని తెలిపారు. మరిన్ని వివరాలకు 9948663053 నందు సంప్రదించగలరు ఆయన తెలియజేశారు.

# ప్యాక్స్ స్టడీ టూర్‌లో రాయికల్ సహకార సంఘం సందర్శన




రాయికల్, మార్చి 28 (నగర నిజం) : జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని మహబూబ్‌నగర్ జిల్లా సహకార అధికారులు, ప్యాక్స్ కార్యదర్శులు స్టడీ టూర్‌లో భాగంగా సందర్శించారు. ఈ పర్యటన జగిత్యాల జిల్లా సహకార అధికారుల ఆదేశాల మేరకు నిర్వహించబడింది.ఈ సందర్భంగా సంఘం నిర్వహిస్తున్న ఆర్థిక వ్యవహారాలు, పంట రుణాలు, బంగారం రుణాలు, భూమి తనఖా రుణాల వసూళ్లు, డిపాజిట్లు సేకరణ, లాకర్ నిర్వహణ వంటి అంశాలపై సంఘం కార్యదర్శి ఎలిగేటి రవికుమార్ సమగ్ర వివరాలు అందించారు. అధికారులు సంఘం పనితీరును పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో రాయికల్ సంఘం పర్సన్ ఇంచార్జి ఏ సాయి కుమార్ గౌడ్, అసిస్టెంట్ రిజిస్ట్రార్, ఏ ఆర్ అసద్, నాగ సంకీర్త్, ఎం డి నిజాముద్దీన్, కే వేణు మాధవ్, సంఘం కార్యదర్శి ఎలిగేటి రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.





# పదవ తరగతి పరీక్షలను సజావుగా నిర్వహించాలి

**పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 28 నగర నిజం : వికారాబాద్ జిల్లాలో పదవ తరగతి పరీక్షలను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అధికారులకు సూచించారు.శనివారం పదవ తరగతి పరీక్షల సందర్భంగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోని పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా పర్యటించి పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు. అనంతరం చీఫ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో డ్యూటీ రిజిస్టర్, ప్రశ్నపత్రాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు శాతం అదేవిధంగా మెడికల్ సిబ్బంది గురించి ఆరా తీసి అక్కడ ఉన్న మందులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్ జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో మంచినీటి సదుపాయంతో పాటు మందులను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా విద్యాధికారి రేణుకా దేవి, చీఫ్ సూపరింటెండెంట్ రాజులు ఉన్నారు.

# తెలంగాణ జాగృతిలోకి భారీగా చేరికలు



మొయినాబాద్, 28 మార్చ్ (నగర నిజం): తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు రూప్ సింగ్,జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు కుమ్మరి శివశంకర్ ఆధ్వర్యంలో చేవెళ్ళ మరియు, కల్వకుర్తి నియోజకవర్గాలకు చెందిన వివిధ పార్టీల నుండి సుమారు 100 మందికి పైగా ముఖ్య నాయకులు, కార్యకర్తలు తెలంగాణ జాగృతిలో అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అధ్యక్షతన పార్టీలో చేరారు. తెలంగాణ జాగృతి కార్యనిర్వాహక అధ్యక్షుడు రూప్ సింగ్, రాష్ఠ అధికార ప్రతినిధి నల్లమల్ల శ్రీకాంత్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శులు దూకుంట్ల నరేష్, వరలక్ష్మి, శ్రీనివాస్ తదితర నేతలు కొత్తగా చేరిన వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత తో పాటు జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి, జాగృతి రంగారెడ్డి జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు కుమ్మరి శివకుమార్ లు మాట్లాడుతూ రాజకీయ ప్రత్యామ్నాయం ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం ఒక కీలకమైన సంధిదశలో ఉందని, ప్రజలు ఆశిస్తున్న అభ్యుదయకరమైన నాయకత్వాన్ని అందించేందుకు కల్వకుంట్ల కవితమ్మ నాయకత్వంలోని 'తెలంగాణ జాగృతి' సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఉద్యమ కాలం నుండి తెలంగాణ సంస్కృతిని, అస్తిత్వాన్ని ప్రపంచవ్యాప్తం చేయడంలో కవితమ్మ గారు పోషించిన పాత్ర అసామాన్యమైనదని, ఇప్పుడు అదే స్ఫూర్తితో ఒక బలమైన రాజకీయ ప్రత్యామ్నాయంగా ఈ పార్టీ ఎదుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. కేవలం నినాదాలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పార్టీ పనిచేస్తుందని, యువత, మహిళలు, మరియు బడుగు బలహీన వర్గాలకు ఈ ప్రయాణం ఒక పెద్ద భరోసా అని ఆయన అన్నారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుత రాజకీయ గందరగోళానికి తెరదించి, ప్రగతిశీల మార్గంలో తెలంగాణ ప్రయోజనాలే పరమావధిగా అడుగులు వేయబోతున్నట్లు వెల్లడించారు.పార్టీలో చేరిన వారిలో ముఖ్యులు. సంగేరి నగేష్, పుట్నాల పరమేష్ గౌడ్, గుణాల మాధవ రెడ్డి, గౌరవ్ కుమార్, గౌరవ్ మల్లేష్, తుమ్మలూరు అంజయ్య, గోల రాజు, వీరేష్, సంజీవ రెడ్డి, నగేష్, షణ్ముఖ్ కుమార్, విశాల్, శివరామకృష్ణా రెడ్డి, కార్తీక్ రెడ్డి, ఆనంద్, తదితర ముఖ్య నేతలు ఉన్నారు.

# వీడని కుల వివక్ష

**కుల వివక్షకు యువకుడు బలి**

**దళిత యువతిని వివాహం చేసుకున్నాడని ఆస్తి నిరాకరణ**

**సెల్ టవర్ పై ఉరి వేసుకున్న యువకుడు**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 28 నగర నిజం : వీడని కులవివక్ష సమాజంలో ఇంకా కుల వివక్ష ఎంత లోతుగా వేరూర్చుకుపోయిందో చూపించే విషాద ఘటన మోమిన్‌పేట్ మండలం కేసారం గ్రామంలో చోటుచేసుకుంది. దళిత యువతిని వివాహం చేసుకున్నాడనే కారణంతో తండ్రి ఆస్తి ఇవ్వకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురైన యువకుడు సెల్‌ఫోన్ పై ఉరి వేసుకుని ప్రాణాలు తీసుకున్నాడు.గ్రామానికి చెందిన ముదిరాజ్ వర్గానికి చెందిన కావలి నరేందర్ అలియాస్ నాగరాజ్ (38) శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఎస్సీ యువతిని ప్రేమ వివాహం చేసుకున్నాడు. ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. అయితే, కులాంతర వివాహాన్ని అంగీకరించని తండ్రి యాదయ్య, ఇంటి స్థలం మరియు సుమారు 15 గుంటల వ్యవసాయ భూమిలో వాటా ఇవ్వకుండా నిరాకరించాడు.ఇటీవల ఆ భూమిని ఇతరులకు అమ్మేందుకు తండ్రి ప్రయత్నిస్తున్నాడని తెలుసుకున్న నరేందర్ తీవ్ర ఆవేదనకు గురయ్యాడు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం కేసారం గ్రామ సమీపంలోని సెల్ టవర్‌పైకి ఎక్కి, కేబుల్ వైర్లను మెడకు చుట్టుకుని దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.మరణానికి ముందు గ్రామపంచాయతీ సెక్రటరీ, సర్పంచ్, ఉపసర్పంచ్ లకు లేఖ రాసి, తనకు సంబంధించిన ఆస్తిని గ్రామంలో ఎవరూ కొనుగోలు చేయవద్దని విజ్ఞప్తి చేసినట్లు సమాచారం.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఇలాంటి సంఘటనలు సమాజం ఎంత ముందుకు వెళ్లినా, మనసులు మాత్రం ఇంకా కుల కట్టుబాట్లలోనే బంధించబడి ఉన్నాయనే చేదు నిజాన్ని బహిర్గతం చేస్తున్నాయి. ప్రేమించి పెళ్లి చేసుకున్న కొడుకును అంగీకరించలేని తల్లిదండ్రుల మానసికత, ఒక కుటుంబాన్ని నాశనం చేయడమే కాకుండా, రెండు చిన్నారులను తండ్రి లేకుండా చేసింది.కులం పేరుతో మనుషుల్ని తక్కువ చేసి చూడడం, వారి హక్కులను కాదనడం ఎంతటి ఘోర పరిణామాలకు దారితీస్తుందో ఈ ఘటన స్పష్టంగా చెబుతోంది. ఇలాంటి వివక్షను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# బెట్టింగ్‌ను నిర్మూలిద్దాం యువతను కాపాడుకుందాం



**వికారాబాద్ పట్టణ సీఐ రఘు కుమార్**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 28 నగర నిజం : బెట్టింగ్ ను నిర్మలిద్దాం యువతను కాపాడుదాం అని వికారాబాద్ పట్టణ సీఐ రఘు కుమార్ అన్నారు.ఐపీఎల్ ప్రారంభం కాబోతుంది కాబట్టి ఎంతో మంది యువకులు దీనికోసం ఎదురు చూస్తూ ఉంటారు ఐపీఎల్ ని కేవలం ఆటగా మాత్రమే చూసి ఎంజాయ్ చేయాలి అలా కాకుండా సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో అక్రమమైన మార్గాలు వెతుకుతూ బెట్టింగ్ కు పాల్పడి, డబ్బులు కోల్పోయాక నేరాల వైపు చూస్తున్నట్టు తెలుస్తుంది. చిన్నగా ప్రారంభమైన ఈ బెట్టింగ్ పెద్ద మొత్తంగా మారి బెట్టింగ్ లో డబ్బులు కోల్పోయాక కుటుంబంలో గొడవలు, ఆర్థిక ఇబ్బందులు, మానసిక ఒత్తిడికి గురై సూసైడ్ చేసుకునే దాకా వెళుతుంది కాబట్టి తల్లిదండ్రులు ముఖ్యంగా మీ పిల్లలు ఆన్లైన్లో క్రికెట్ చూస్తున్న,బెట్టింగ్ యాప్స్ డౌన్లోడ్ చేసుకున్న మీరు గమనిస్తూ ఉండాలని తల్లిదండ్రులు సూచించారు.ఎవరైనా బెట్టింగ్ పాల్పడి నట్టు మీకు సమాచారం ఉంటే ఈ 8712670030 కి ఫోన్ చేసి సమాచారం ఇచ్చినట్లయితే వాళ్లపైన చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రఘుకుమార్ తెలియజేశారు.

# పటాన్‌చెరులో వైభవంగా శ్రీ సీతారాముల రథోత్సవం

**రథాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**భక్తజన సంద్రమైన పట్టణ వీధులు**



నగర నిజం మార్చి 28 సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పట్టణంలో శ్రీరామనవమి వేడుకలు అంబరాన్నంటాయి. శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అనంతరం, శనివారం సాయంత్రం జలగారి ఎట్టయ్య ఆధ్వర్యంలో శ్రీరామ రథోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ వేడుకకు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన రథోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సీతారామాంజనేయ స్వామి కృపాకటాక్షాలతో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. రాముడి పాలనలాగే రాష్ట్రం కూడా సుభిక్షంగా ఉండాలని ఆయన కోరుకున్నారు.స్థానిక రామ మందిరం నుండి ప్రారంభమైన ఈ రథోత్సవం పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగింది. రంగురంగుల పూలు, విద్యుత్ దీపాలతో అలంకరించిన రథంపై సీతారాములు ఊరేగుతుండగా, భక్తులు జై శ్రీరామ్ నినాదాలతో హోరెత్తించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండాపోలీసులు కమిటీ సభ్యులు పటిష్టమైన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాయికాడి విజయ్ కుమార్, జలగరి దేవకుమార్, పుర ప్రముఖులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని రథోత్సవాన్ని విజయవంతం చేశారు.



# రాజీ మార్గమే రాజ మార్గం

**పగ ప్రతీకారాలతో ఏమి సాధించలేరు**

**లోక్ అదాలత్ తో సత్వర న్యాయం**

**జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**








వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 28 నగర నిజం : వికారాబాద్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు సముదాయంలో శనివారం నాడు జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రిన్సిపల్ ౚ సెషన్ జడ్జ్ సిహెచ్. చంద్ర కిషోర్ ముఖ్య అతిథిగా, జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి ప్రధాన న్యాయమూర్తి సిహెచ్ చంద్ర కిషోర్ మాట్లాడుతూ, లోక్ అదాలత్ ద్వారా వివాదాలను త్వరితగతిన, సౌహార్దపూర్వకంగా పరిష్కరించుకోవడం సాధ్యమవుతుందని తెలిపారు. కోర్టులలో పెండింగ్‌లో ఉన్న కేసులను తగ్గించడంలో లోక్ అదాలత్ కీలక పాత్ర పోషిస్తుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అలాగే చిన్న చిన్న వివాదాలను పరస్పర చర్చల ద్వారా పరిష్కరించుకోవడం వల్ల సమయం, ఖర్చు రెండూ ఆదా అవుతాయని పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా మాట్లాడుతూ, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ న్యాయవ్యవస్థకు సహకరిస్తుందని తెలిపారు. లోక్ అదాలత్ వంటి వేదికలు ప్రజలకు న్యాయం త్వరగా అందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రజలు చట్టపరమైన సమస్యలను సత్వరంగా పరిష్కరించుకోవడానికి ముందుకు రావాలని, పోలీస్ మరియు న్యాయ వ్యవస్థపై విశ్వాసం ఉంచాలని కోరారు. ముఖ్యంగా రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు, రోడ్డు ప్రమాద భీమా కేసులు మరియు సివిల్ వివాదాలను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవడం వల్ల ఇరు వర్గాల మధ్య సత్సంబంధాలు నెలకొంటాయని ఎస్పీ వివరించారు. కోర్టుల చుట్టూ తిరిగే శ్రమ తగ్గడమే కాకుండా, పోలీసు స్టేషన్లలో నమోదైన కేసులను సామరస్యంగా ముగించుకోవడానికి ఇదొక సువర్ణావకాశమని ఆమె తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఉన్న పోలీస్ అధికారులు లోక్ అదాలత్ విజయవంతం కోసం చురుగ్గా పని చేస్తున్నారని తెలిపినారు.అనంతరం ముఖ్య అతిథిలు మెడియోషన్ పైన ప్రజలకు అవగాహన కల్పించడానికి కాక్షిదారులతో కలసి లఘు చిత్రాన్ని విక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ ఎం. వెంకటేశం, జూనియర్ సివిల్ జడ్జ్ శాంతి లత, అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ వైష్ణవి సభపతి, డిసిఆర్బి డీఎస్పీ జానయ్య, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ద్వితీయ శ్రేణి మేజిస్ట్రేట్ నర్సింహులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పోలీస్ శాఖ అధికారులు, న్యాయవాదులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# నారాయణ స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే సంబరాలు




వనపర్తి జిల్లా నగర నిజం మార్చి28 వనపర్తి జిల్లా కేంద్రంలోని శనివారం నాడు నారాయణ స్కూల్లో ప్రీ ప్రైమరీ, ప్రైమరీ విద్యను పూర్తిచేసుకున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహక బృందం విద్యార్థులకు నియామక పత్రాలు, మెడల్స్ అందజేసి అభినందించింది.కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ బయందర్ మాట్లాడుతూ.. విద్యార్థి జీవితంలో ఈ వేడుకలు ఒక ముఖ్యమైన మైలురాయని, ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు రీనగుప్త, మాధురి, వైస్ ప్రిన్సిపాల్ రవళి, షర్మిక, ఏవో శంకర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా బావించాలి**

**మహేశ్వరం జోన్ డీసీపీ కె.నారాయణ రెడ్డి ఐపీఎస్**



ఇబ్రహీంపట్నం, మార్చి 28 ( నగరనిజం ) : మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని మహేశ్వరం డీసీపీ కె.నారాయణ రెడ్డి ఐపీఎస్ అన్నారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఇబ్రహీంపట్నం కోర్టులో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన వ్యక్తులతో మహేశ్వరం డీసీపీ నారాయణ రెడ్డి సమావేశం నిర్వహించి, వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ... మద్యం సేవించి వాహనం నడపడం వలన జరిగే ప్రమాదాలు ఎంత తీవ్రంగా ఉంటాయో, ఒక క్షిణిక నిర్లక్ష్యం అనేక ప్రాణాలను బలిగొనవచ్చని స్పష్టంగా వివరించారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. మద్యం సేవించిన తర్వాత వాహనం నడపకుండా ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలన్నారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మన ప్రాణం మాత్రమే కాకుండా ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఇకపై ఇలాంటి తప్పిదాలు పునరావృత్తం కాకుండా, చట్టాలను గౌరవిస్తూ బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని సూచించారు. అనంతరం రోడ్డు ప్రమాదాలు బాధితులను కూడా తీసుకువచ్చి, వారి అనుభవాలను ప్రత్యక్షంగా పంచుకునేలా చేయడం ద్వారా ఆ ప్రమాదాల వెనుక ఉన్న వాస్తవ పరిస్థితులను అందరికి తెలియజేశారు. బాధితులు ఎదుర్కొన్న శారీరక, మానసిక, ఆర్థిక ఇబ్బందులను వినిపిస్తూ ఒక్క తప్పిదం ఎంతటి పెద్ద నష్టాన్ని కలిగిస్తుందో గుర్తు చేశారు. ఒక చిన్న పొరపాటు వల్ల రెండు కుటుంబాలు జీవితాంతం బాధపడే పరిస్థితి వస్తుందన్నారు. అందుకే డ్రైవింగ్ చేసేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ కేపీవీ రాజు, సీఐలు మహేందర్ రెడ్డి, సత్యనారాయణ, నందీశ్వర్ రెడ్డి, ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన లెజిస్లాటర్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మీట్ 2026







కొల్లాపూర్ మార్చి 28 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో తెలంగాణ లెజిస్లేటర్స్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మీట్–2026' (మొదటి ఎడిషన్) ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మరియు సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, సహచర మంత్రులతో పాటు జూపల్లి కృష్ణారావు క్రీడాజ్యోతిని వెలిగించి స్పోర్ట్స్ మీట్‌కు శ్రీకారం చుట్టారు. అనంతరంబెలూన్లను గాల్లోకి ఎగురవేసి క్రీడా ఉత్సవాన్ని ప్రారంభించారు. నిరంతరం ప్రజాసమస్యల పరిష్కారంలో నిమగ్నమయ్యే ప్రజాప్రతినిధులకు శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం ఎంతో అవసరమని ఈ సందర్భంగా నేతలు పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరూ ఒకే వేదికపై క్రీడా స్ఫూర్తిని చాటడం శుభపరిణామ మన్నారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగు యూనివర్సిటీ జర్నలిజం విద్యార్థుల ప్రేమాక్షరి పుస్తకావిష్కరణ వేడుకలు



కూకట్పల్లి మార్చి 28,( నగర నిజం ప్రతినిధి) :సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలోని జర్నలిజం శాఖ విద్యార్థులచే రచించబడిన 'ప్రేమాక్షరి' కథలు, కవితలు పుస్తకాన్ని శనివారం రోజు ఎన్.టి.ఆర్. కళామందిరంలో వర్సిటీ ఉపాధ్యక్షులు ఆచార్య వెలుదండ నిత్యానందరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రవణం, భాషణం, పఠనం, లేఖనం పాత్రికేయులకు ఉండాల్సిన లక్షణాలని అభిప్రాయపడ్డారు. సామాజిక పరివర్తనలో కాలానుగుణంగా సాహిత్య సాంస్కృతిక, సంప్రదాయాలలో మార్పులు అనివార్యమని అన్నారు.జర్నలిజం శాఖ విద్యార్థుల రచనలను ప్రోత్సహించడానికి ప్రతి ఏడాదికి పదిహేను వేల రూపాయలను అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ సీనియర్ సంపాదకులు డా. కె.శ్రీనివాస్ మాట్లాడుతూ పాత్రికేయరంగంలోని ప్రతినిధులకు సామాజిక, రాజకీయ, ఆర్థికాంశాలతో పాటు సమాజంలోని కుటుంబ వ్యవస్థలపై కూడా లోతుగా అవగాహన ఉండాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. ఆధునిక మాధ్యమాల ద్వారా సమాజం ప్రభావితమయ్యే రీతిలో సమాచారాన్ని అందజేసే బాధ్యత జర్నలిస్టులపై ఉందని పేర్కొన్నారు.అలాగే కార్యక్రమానికి ముందుగా జానపదశాఖ విద్యార్థులు ప్రదర్శించిన బోనాలు,లంబాడి నృత్యాలు పలువురిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య హనుమంతరావుతో పాటు జర్నలిజం శాఖాధిపతి ఆచార్య బిహెచ్. పద్మప్రియ, డా. వనజ, డా. షేక్ హసీనా, డా. షేక్ సమీర్, డా. వెంకటేశ్వర్లు, ప్రేమాక్షరి పుస్తక రచయితలు, సంపాదకులు కొండూరి కోటిబాబు, ఎస్.కళ్యాణ్ దాస్, నాగుల అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లాలో లోక్ అదాలత్‌తో 5625 కేసులు..రాజీమార్గంతో పరిష్కారం




వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 28(ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు) వనపర్తి జిల్లాలో లోక్ అదాలత్ కేసుల పరిష్కారం శనివారం నాడు సమావేశంలో పాల్గొన్న జిల్లా న్యాయవాదులు లోక్ అదాలత్ అంటే ప్రజల న్యాయ పీఠము అని కేసు రాజీ పడినట్లయితే కక్షిదారులు ఇరువురు గెలుపొందినట్లే అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎమ్.ఆర్ సునీత అన్నారు. వనపర్తి జిల్లా కోర్ట్ లో నిర్వహించిన లోకాదాలత్ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ రాజీపడ దగ్గ కేసులు రాజిచేసుకునేందుకు లోక్ అదాలత్ మంచి అవకాశం అని అన్నారు. ప్రతి మూడు నెలలకి ఒకసారి నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లో రాజీ పడదగ్గ కేసులు అనగా అన్నదమ్ముల మధ్య తాగదాలు, చెక్ బౌన్స్ కేసులు, మోటార్ వెహికిల్ ప్రమాదము కేసులు, కుటుంబ తాగాదా కేసులు, భార్యభర్తల కేసులు, సైబర్ క్రైమ్ కేసులు మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి కేసులు ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరుగకుండా రెండు వర్గాలు కూర్చుని మాట్లాడుకుని కేసులను పరిష్కరించుకునే అవకాశం జాతీయ లోక్ అదాలత్ కల్పించిందని సూచించారు. శనివారం నాడు నిర్వహించిన లోక్అదాలత్ లో జిల్లాలో వివిధ కోర్టులలో పెండింగ్ లో ఉన్న కేసులు 5625 కేసులు పరిష్కారమయ్యాయని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి వి రజని, సీనియర్ సివిల్ జడ్జ్ జి కలర్చన, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్ కే కవిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ టి కార్తీక్ రెడ్డి, ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి శ్రీలత, సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎన్. అశ్విని, బార్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్, బార్ అసోసియేషన్ కార్యదర్శి వెంకటరమణ న్యాయ వాదులు, బ్యాంకు మేనేజర్, కోర్టు సిబ్బంది మరియు లోకదాలత్ సిబ్బంది పాల్గొన్నారు.




# ఢిల్లీ వరల్డ్ స్కూల్లో ఘనంగా వార్షిక సంస్కృతిక వేడుకలు



**విద్యార్థులు పట్టుదలతో చదివి ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించాలి**
**ఇంగ్లీష్ తో పాటు తెలుగు- హిందీ - చాలా ప్రాముఖ్యత ఇవ్వాలి**
**డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు**




వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 28 (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు): వనపర్తి జిల్లా కేంద్రంలోని శనివారం నాడు నిర్వహించిన ఢిల్లీ వరల్డ్ స్కూల్ లో వార్షిక సంస్కృతిక కార్యక్రమాలో భాగంగా స్కూల్ చైర్మన్ నల్లపాటి వెంకటేశ్వరరావు, స్కూల్ ప్రెసిడెంట్ రాజేశ్వరి, స్కూల్ డైరెక్టర్ నల్లపాటి సాయినాథ్ నాయుడు, విద్యార్థుల కు గొప్ప విద్యను అందిస్తున్న వార్షిక ఏర్పాటుకు ఇది ఒక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డి, విద్యార్థులు తమ లక్ష్యాన్ని సాధించే క్రమంలో ఎదురయ్యే ఆటంకాలతో నిరుత్సాహానికి గురి కావద్దని .. పట్టుదలతో చదివి లక్ష్యానికి చేరుకోవాలని డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి లోని ఢిల్లీ వరల్డ్ స్కూల్ లోవార్షిక సాంస్కృతిక సమావేశ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరయ్యారు. సందర్భంగాడాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.విద్యార్థులు తమ ప్రతిభను నిరూపించగలుగుతే ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు నైతిక విలువలు కూడా నేర్పించండి అని ఉపాధ్యాయులకు సూచించారు.క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఇంట్లో పిల్లలకు తెలుగులోనే మాట్లాడే విధంగా చూడాలని తెలుగు భాష తల్లి కన్నా గొప్పదని అన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్లు, రీల్స్ కు దూరంగా ఉండి చదువుకోవాలని అప్పుడే.. మంచి ర్యాంకులు సాధిస్తారని సూచించారు. అంతేకాకుండా మానసిక ఉల్లాసానికి విద్యార్థులకు క్రీడలు, యోగ, జిమ్ లాంటి సాధనలు కూడా అవసరమని, అకాడమీ యాజమాన్యం విద్యార్థులను ఆ దిశగా ప్రోత్సహించాలని సూచించారు.కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి పట్టణ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు కోట్ల రవి, వనపర్తి జిల్లా ఏఐపిసి అధ్యక్షులు నాగార్జున,వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, వనపర్తి మండల్ ఎం ఎస్ యు ఐ అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్, వనపర్తి కౌన్సిలర్స్ రమాదేవి, బండారి విజయలక్ష్మి , సీనియర్ నాయకులు మణిగిల్ల బాల్ రాజు,ఎంట్ల రవి, సిరివాటి సురేష్, రాహుల్ పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు , విద్యార్థి విద్యార్థిని తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.











# తాండూరు నాపరాతిని మైనర్ మినరల్‌లో చేర్చండి

**రాష్ట్ర గనులు, భూగర్భ శాఖ మంత్రికి అసోసియేషన్ల వినతి**
**తాండూరు ఎమ్మెల్యే సమక్షంలో మంత్రితో భేటి**



నగర నిజం తాండూర్ ప్రతినిధి మార్చి 28 ::: తాండూరులోని నాపరాతి పరిశ్రమను మైనర్ మినరల్‌లో చేర్చేవిధంగా చూడాలని రాష్ట్ర గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని తాండూరు మండల క్వారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, స్టోన్ మర్చంట్స్ అసోసియేషన్ సభ్యులు కోరారు.శనివారం హైదరాబాద్‌లో మంత్రి వివేక్ వెంకటస్వామిని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆద్వర్యంలో అసోసియేషన్ సభ్యులు భేటి అయ్యారు.ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు తాండూరు నాపరాతి పరిశ్రమ ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలను మంత్రి దృష్టికి తీసుకవెళ్లారు.తాండూరు ప్రాంతంలో సుమారు 20 నుంచి 30వేల మంది ప్రజలు తాండూరు నాపరాతి(లైమ్ స్టోన్/షాబాద్ స్టోన్/నాపా స్లాబ్)పై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు.తాండూరు నాపరాతిని మేజర్ మినరల్‌లోకి మార్చడం వల్ల ఇబ్బందులు ఎదుర్కోంటున్నట్లు వివరించారు.రాయల్టీ భారం మోయలేకపోతున్నామని ఆవేధన వ్యక్తం చేశారు. కావున లైమ్ స్టోన్ స్లాబ్స్ / షాహాబాద్ స్టోన్‌ను మైనర్ మినరల్‌గా పునర్వర్గీకరణ చేయాలని కోరారు. రాయల్టీ, ఇతర ఛార్జీలను సవరించి సక్రమంగా నిర్ణయించాలని కోరారు.ఇందుకు మంత్రి వివేక్ వెంకట స్వామి సానుకూలంగా స్పందిస్తూ మైనర్ మినరల్‌లోకి మార్చే అంశాన్ని పరిశీలిస్తామని, రాయల్టీ భారం తగ్గించేలా దృష్టిసారిస్తామని తెలిపినట్లు ఇరు అసోసియేషన్ల అధ్యక్షులు అబ్దుల్ రవూఫ్, ఎంఏ నయూం(అప్పూ)లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ల ఉపాధ్యక్షులు ఓం ప్రకాశ్ సోమాని, మొహమ్మద్ అన్వర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ జుబైర్ పాషా తదిరులు ఉన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ కళాశాల వద్ద గుర్తుతెలియని యువకుడి ఆత్మహత్య

**కుళ్లిపోయిన మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న రాజేంద్రనగర్ పోలీసులు**

**మృతదేహం పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలింపు**






రాజేంద్రనగర్, మార్చి 28(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వద్ద గుర్తు తెలియని యువకుడు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపింది. మృతదేహం గుర్తుపట్టడానికి వీలు లేని రీతిలో కుళ్ళిపోయింది. స్థానికులు అందించిన సమాచారం మేరకు ఘటనా స్థలాన్ని సందర్శించిన రాజేంద్రనగర్ పోలీసులు.... మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. రాజేంద్రనగర్ పోలీసుల కథనం ప్రకారం ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గుర్తుతెలిని ఓ యువకుడు (40) ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం లోని ఓ చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతదేహం గుర్తుపట్టడానికి వీలు లేని రీతిలో కుళ్లిపోయింది. చెట్టుకు వేలాడుతున్న యువకుడి మృతదేహాన్ని గమనించిన స్థానికులు... ఈ విషయంపై స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న రాజేంద్రనగర్ పోలీసులు.... మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అయితే మృతదేహం గుర్తుపట్టడానికి వీలు లేని రీతిలో కుళ్లిపోయి ఉండడంతో మృతుడు ఎవరూ అన్నది ఇంకా తేలలేదు. ఈ మేరకు అనుమానాస్పద మృతి కింద రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ మేరకు సమీప పోలీస్ స్టేషన్ల లో ఏవైనా మిస్సింగ్ కేసులు నమోదయ్యాయా అనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు.

# కేసుల సత్వర పరిష్కారానికై లోక్ అదాలత్

**రాజీ పడితే ఇద్దరు గెలిచినట్లే**

**జిల్లాలో రాజిపడ్డ కేసులు 38097**

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి సిహెచ్ చంద్ర కిషోర్**






వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 28 నగర నిజం :వికారాబాద్ లో కేసుల సత్వర పరిష్కారానికి జాతీయ లోక్ అదాలత్ మంచి వేదిక అని వికారాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సిహెచ్ చంద్ర కిషోర్ అన్నారు. రాజీ పడితే ఇద్దరు గెలిచినట్టే అని ఆయన తెలిపారు. శనివారం నాడు వికారాబాద్ జిల్లా కోర్ట్ లో నిర్వహించిన లోక్ అదాలత్ కార్యక్రమంలొ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సిహెచ్ చంద్రకిశోర్ మాట్లాడుతూ రాజిపడ దగ్గ కేసులు రాజిచేసుకునేందుకు ఇది సువర్ణ అవకాశమని ఆయన అన్నారు. ప్రతి మూడు నెలలకి ఒకసారి నిర్వహించే ఈ జాతీయ లోక్ అదాలత్ లొ రాజిపాదగ్గ కేసులు అనగా అన్నదమ్ముల మధ్య తాగదాలు చెక్ బౌన్స్ కేసులు మోటార్ వెకిల్ ప్రమాదము కేసులు కుటుంబ తాగాదా కేసులు భార్యభర్తల కేసులు సైబర్ క్రైమ్ కేసులు డ్రంకన్ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల ఇలాంటి వన్ని కేసులు ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరుగకుండా రెండువర్గాలు కూర్చుని మాట్లాడుకొని కేసులను తొలిగించుకునే అవకాశం జాతీయ న్యాయసేవ చట్టం 1987తీసుక రావడం జరిగిందని అన్నారు.ఎందుకంటే న్యాయమూర్థుల సంఖ్య తక్కువగా ఉండడము కేసులసంఖ్య పెరిగి పోవడము జరుగుతుంది వేసిన కేసులకు సత్వర న్యాయము జరగలేక పోతుంది కాబట్టి ఈ లోక్ దాలత్ ద్వారా రాజి పడే కేసులు రాజిపడేలా అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. కాబట్టి కోర్టు లకు పనిభారము తగ్గుతుంది అలాగే చిన్న కేసులకి ఏళ్ల తరబడి కోర్ట్ చుట్టూ తిరుగకుండా ఉంటుందన్న ఉద్దేశంతోనే లోక్ అదాలత్ పెట్టడము జరిగిందన్నారు .అంతేకాకుండా మన జిల్లా కోర్ట్ ఆవరణలో మెడియేషన్ సెంటర్ కూడా ఉన్నాదని దీనికి ఎనిమిది మంది న్యాయవాదులు ఉన్నారని వారికి జ్యూడిషల్ అకాడమీ లో శిక్షణకూడా ఇచ్చారని తెలియజేశారు.కాబట్టి ఏదైనా కేసులు రాజి పడాలంటే మెడియోషన్ ద్వారా వెళ్లినట్లయితే మన మీడియటర్స్ ఇరు పార్టీలను కూర్చోబెట్టి వారికి అర్థమైయ్యే విదంగా వారికి కౌన్సిలింగ్ ఇస్తారు తెలిపారు. ఇరు పార్టీలను రాజి పడేవిదంగా తెలుపు తారు అందుకే ఏ మెడియేషన్ ను అందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మెడియేషన్ ఏవిదంగా పనిచేస్తుందో లఘు చిత్రంలో ప్రదక్షిస్తున్నారు అన్నారు.దాన్ని అందరికి అర్థమయ్యేలా నిర్మించారాని అన్నారు. ఈ లాగుచిత్రాన్ని నాయమూర్తులు అందరు కూర్చొని విక్షించారు ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయమూర్తి చంద్రకిశోర్ జిల్లా న్యాయసేవ సెక్రెటరీ సీనియర్ సివిల్ న్యాయమూర్తి వెంకటేశ్వర్లు, జూనియర్ సివిల్ జడ్జి న్యాయమూర్తి శాంతిలత అదనపు జూనియర్ సివిల్ జడ్జి వైష్ణవి,జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ,పిపి లు మేరజ్ పెర్దోషు అన్వేషింగ్ సమీన బేగం మరియు న్యాయవాదులు సంపూర్ణనంద్ నాగరాజు వెంకట్ రెడ్డి. టి వెంకటేష్ రాము శ్రీనివాస్ వసుందర రాజశేఖర్ మరియు బార్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# సామాజిక, రాజకీయ అంశాలే కాదు.. జర్నలిస్టులూ ప్రేమను వ్యక్తపరచొచ్చు

**కాకపోతే లోతుగా అధ్యయనం చేయాలి**

**ప్రేమాక్షరి పుస్తక ఆవిష్కరణలో సీనియర్ సంపాదకులు డా.కె. శ్రీనివాస్.**



కూకట్పల్లి మార్చి 28,(నగర నిజం ప్రతినిధి) :జర్నలిస్టులు కేవలం సామాజిక, రాజకీయ అంశాలే రాయాలని ఏముందని, ప్రేమ గురించి కూడా రాయవచ్చని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ జర్నలిజం విద్యార్థులు చాటి చెప్పారని సీనియర్ సంపాదకులు డా.కె. శ్రీనివాస్ అన్నారు. జర్నలిజం విద్యార్థులు రచించిన ప్రేమాక్షరి పుస్తకావిష్కరణ వర్సిటీ నాంపల్లి క్యాంపస్‌లోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన కె. శ్రీనివాస్ మాట్లాడుతూ. జర్నలిస్టులు లోతుగా అధ్యయనం చేసి రాయాల్సిన అవసరం ఉందని తెలిపారు. క్లియర్‌గా, ఎఫెక్టీవ్‌గా చెప్పడం అవసరం అన్నారు. కేవలం రాయడం ద్వారానే కాకుండా జర్నలిస్టులు మోడ్రన్ మీడియాకు తగ్గట్లుగా తమ భావాలను స్పష్టంగా చెప్పాలన్నారు. తెలుగు వర్సిటీ జర్నలిజం విద్యార్థి మిత్రులు మంచి ప్రయత్నం చేశారని, విదేశాల్లో జర్నలిజం విద్యార్థులు వీక్లీ పేపర్, రేడియో స్టేషన్లు నడుపుతారని, మీరు ఒక పుస్తకం తేవడం అభినందనీయం అని తెలిపారు. అలాగే ఇంకా ఏదైనా బ్లాగ్ లేదా వర్సిటీ ఫేస్‌బుక్ పేజీ నింపడం, వెబ్‌సైట్ నడపడం ఆలోచించాలని సూచించారు. ఒకప్పుడు ప్రేమికుల రోజు అంటే బహిష్కరణ, బలవంతపు పెళ్లిళ్లు లాంటి నేర వార్తలు కనిపించేవని, నెమ్మదిగా అటువంటి దృక్కోణం మారుతోందని తెలిపారు. సమాజంలో ప్రేమ మీద ఉండే దృక్కోణాలను విద్యార్థులు ఈ పుస్తకం ద్వారా పరిచయం చేశారన్నారు. ప్రేమలో ఒక్కోసారి విలన్స్ ఆడవాళ్లు అన్నది ఈ పుస్తకంలో చూపారని, కానీ పేపర్లలో చూస్తుంటే మగవాళ్లే విలన్స్‌గా కనిపిస్తుంటారని తెలిపారు. ప్రేమోన్మాదులు మగవాళ్లలో ఉంటారు కానీ, ఆడవాళ్లలో ఉండరని అన్నారు. తమకు దక్కలేదనే కోపంతో ఆడపిల్లలను చంపేసే మగవాళ్లు ఉన్నారు కానీ, మగవాడు దక్కలేదని చంపే ఆడపిల్లలు లేరని తెలిపారు.

**మరో మంచిపుస్తకంలో వస్తే రూ.15వేలు : వర్సిటీ వీసీ**

సభాధ్యక్షత వహించిన తెలుగు వర్సిటీ వీసీ ఆచార్య వెలుదండ నిత్యానందరావు మాట్లాడుతూ జర్నలిజం విద్యార్థులు ఈరోజు ఒక మంచి కార్యక్రమాన్ని చేపట్టారని కొనియాడారు. అయితే శ్రవణం, పఠనం, ఆసనం, లేఖనం.. వంటి వాటిలో మరింత ఎదగాలని సూచించారు. జర్నలిజం విద్యార్థులకు ఉపయోగపడేలా మరో మంచి పుస్తకం రాస్తే వర్సిటీ నుంచి 15 వేల రూపాయలు అందిస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు, శాఖాధిపతి ఆచార్య బి.హెచ్ పద్మప్రియ, డీన్‌లు విజయపాల్, వనజ, జర్నలిజం అధ్యాపకులు డా.షేక్ హసీనా, డా.షేక్ సమీర్, డా.వెంకటేశ్వర్లు, డా. గోపాల్, ఇతర శాఖల అధ్యాపకులు, ప్రేమాక్షరి సంపాదకులు కొండూరి కోటిబాబు, సహ సంపాదకులు ఎస్. కల్యాణ్ దాస్, నాగుల అంజిబాబు (ఆంజనేయులు), ప్రేమాక్షరులు కె.ప్రశాంత్, వైద్య వెంకటేశ్వర్లు, కొత్తపల్లి శ్రీనివాసు, వై.నదియా, సిరిపురం సునేహ, ఎన్.పవన్‌కుమార్, వై.శ్రీధర్; వరుణ్, రమేష్ నాయుడు,జి.శివకుమార్, వై.ప్రవీణ్, ఎన్.లవన్ కుమార్, సత్యోళ్ల ప్రభాకర్, జర్నలిజం విద్యార్థులు పసుపులేటి హరీష్, జాద అనీల్, నరేష్, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు లక్ష్మణ్‌గౌడ్, సోనియా, ఇతర శాఖల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను అమలు చేయాలంటే నిర్బంధిస్తారా

**ఇందిరమ్మ రాజ్యం అంటే మహిళలను నిర్బంధించడమా?**

**ఆశా వర్కర్ల అక్రమ అరెస్టులను ఖండించిన బి ఆర్ టీ యు**





వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 28 నగర నిజం :ఇచ్చిన హామీలను అమలు చేయాలంటే నిర్బంధిస్తారా అని ప్రశ్నించిన బి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు టైగర్ కృష్ణయ్య.పెండింగ్ జీతాలు చెల్లించాలంటే, దౌర్జన్యంగా అక్రమ అరెస్టులు చేసి నిర్బంధిస్తారా ? అని .బి ఆర్ టి యు . రాష్ట్ర ఉపాధ్యక్షులు. టైగర్ కృష్ణయ్య ప్రభుత్వాన్ని నిలదీసిన కృష్ణయ్య.ఆశా వర్కర్లకు, కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ శనివారం నాడు తలపెట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని భగ్నం చేయడాన్ని, ఆశా కార్యకర్తలను జిల్లా వ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా, హైదరాబాద్ నగరంలో, మహిళలు అని చూడకుండా అక్రమ అరెస్టులతో, దౌర్జన్యపు అరెస్టులతో , వివిధ పోలీస్ స్టేషన్లలో నిర్బంధించడాన్ని బి ఆర్ టి యు వికారాబాద్ జిల్లా కమిటి తీవ్రంగా ఖండిస్తుంది. ఆషా వర్కర్స్ రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని, పిలుపు నీచ్చారు. ఆషా లకు జీతాలు పెంచడం చేత కానప్పుడు ఎందుకు హామీలివ్వాలని, నిలదీశారు? ఇందిరమ్మ రాజ్యం అంటే మహిళలను అక్రమ అరెస్టులతో, దౌర్జన్యపు అరెస్టులతో, పోలీస్ స్టేషన్లలో నిర్బంధించడమా?అని కృష్ణయ్య ప్రశ్నించారు. హైదరాబాదులో ఇంద్ర పార్క్ ధర్నా చౌక్లో ధర్నా చేయడానికి బి ఆర్ టి యు రాష్ట్ర కమిటీకి ,పర్మిషన్ ఇచ్చి తెల్లారేసరికి పర్మిషన్ రద్దుచేసి, హైదరాబాదు వచ్చిన ఆశలను, జిల్లాల నుండి హైదరాబాద్ తరలి వచ్చిన ఆషాలను ఎక్కడికక్కడ ,దౌర్జన్యంగా, అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం ఏంటని? కృష్ణయ్య ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మిక వ్యతిరేకి, ఉద్యోగ వ్యతిరేకి అని కృష్ణయ్య దుయ్యబట్టారు. రాబోవు కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వనికి రేవంత్ రెడ్డి ప్రభుత్వంనికి తప్పకుండా ఆషాలు. కార్మికులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, రైతులు, మహిళలు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపు నీచ్చారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆషా లకు నెలకు 18000/- జీతం ఇవ్వాలని, ప్రతినెల 1వ తేదీన జీతాలు చెల్లించాలని, ఆశలకు ప్రమాద బీమా 50 లక్షల రూపాయలు ఇవ్వాలని, ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని, ఆషాలపై రాజకీయ నాయకుల వేధింపులు ఆపాలని, అధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. లేనిచో రాబోవు రోజుల్లో ఆశా వర్కర్స్ సమస్యలపై బి ఆర్ టి యు యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. జిల్లా నుండి అరెస్ట్ అయినవారిలో జిల్లా అధ్యక్షురాలు. మంజుల ప్రధాన కార్యదర్శి కె. అనిత, జిల్లా నాయకురాలు,సునీత, అనూష,ఇందిర,శ్యామల,వి .అనిత విజయలక్ష్మి.జమున, లావణ్య. శ్రావణి. విజయ, అనసూయ. జిల్లా నుండి దాదాపు 550 మంది వరకు ఆశా వర్కర్లు చలో అసెంబ్లీలో పాల్గొన్నారు. ఆశా వర్కర్ల సమస్యను పరిష్కరించుకుంటే రాబోయే రోజుల్లో చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని మరింత ఉద్రుక్తం చేస్తామని ఆశాలు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో 4600 కేసుల పరిష్కారం



హయత్ నగర్, మార్చి 28, (నగర నిజం) : హయత్ నగర్ కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా మొత్తం 4600 కేసులను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో 14వ అదనపు జడ్జి సల్మా ఫాతిమా, ఏడవ జూనియర్ సివిల్ జడ్జి ఫర్హీం బేగం, 9వ ప్రత్యేక మేజిస్ట్రేట్ భరత్ రెడ్డి, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ లావణ్య కుమార్, ఏసీపీ కాశి రెడ్డి, హయత్ నగర్ స్టేషన్ హౌస్ ఆఫీసర్, అబ్దుల్లాపూర్ మెట్ స్టేషన్ హౌస్ ఆఫీసర్, వనస్థలిపురం స్టేషన్ హౌస్ ఆఫీసర్ పాల్గొన్నారు. బెంచ్ సభ్యులుగా ఏ రామ్మోహన్, మంచాల శంకర్, పంతులు ప్రవీణ్ కుమార్, సాంబశివుడు సంజీవ్ కుమార్ సేవలు అందించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పల్లె లింగం గౌడ్, సీనియర్ న్యాయవాదులు వేణుగోపాల్, సంతోష్ కుమార్ గౌడ్ సహా పలువురు న్యాయవాదులు, హయత్ నగర్ కోర్టు సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. లోక్ అదాలత్ ద్వారా కేసుల త్వరిత పరిష్కారం సాధ్యమవుతుందని అధికారులు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

# జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలకు ఆహ్వానం అందజేత





లాలాపేట, మార్చి 29 (నగర నిజం) : జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని ఏప్రిల్ 5న శాంతినగర్ చౌరస్తాలో సమతా దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ముత్యాల గీతా దయాకర్, కుమార్ షా తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శనివారం క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, కాంగ్రెస్ నాయకుడు ఫిరోజ్‌ఖాన్‌ను కలిసి కార్యక్రమానికి ఆహ్వాన పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తార్నాక యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిరుధ్, కరుణాకర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా బాధితుల కోసం మెగా రక్తదాన శిబిరం





వైదేహినగర్, మార్చి 29, (నగర నిజం) : తలసేమియా బాధితుల సహాయార్థం మదర్ థెరిస్సా చారిటబుల్ సొసైటి ఆధ్వర్యంలో వైదేహినగర్ పార్క్‌లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బి.ఎన్ రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన యువకులను అభినందించిన ఆయన వారికి ప్రశంస పత్రాలు అందజేశారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఇతర దానాల కంటే ఇది గొప్పదని తెలిపారు. రక్తదాతలే నిజమైన హీరోలు అని పేర్కొన్నారు. సామాజిక బాధ్యతతో రక్తదాన శిబిరం నిర్వహించిన చేపూరి శంకర్‌ను అభినందించారు. చేపూరి శంకర్ మాట్లాడుతూ తలసేమియా బాధితుల కోసం తరచూ రక్తదాన శిబిరాలు నిర్వహించి సేకరించిన రక్తాన్ని రెడ్ క్రాస్ సొసైటీకి అందజేస్తున్నామని తెలిపారు. దేశంలో ప్రతిరోజూ వేలాది మంది తలసేమియా బాధితులు ప్రాణాలు కోల్పోతున్నారని, వారి ప్రాణాలను రక్షించేందుకు యువత ముందుకు వచ్చి రక్తదానం చేయాలని కోరారు. కార్యక్రమంలో విశిష్ట అతిథిగా వి రత్నాకర్, ఇమ్మడి బుచ్చయ్య, లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఎవరెస్ట్ అండ్ కలాం ఫౌండేషన్ ప్రతినిధులు, మల్లికార్జున భక్త సమాజం అధ్యక్షుడు ముద్దగౌని సతీష్ గౌడ్, బి.ఆర్.ఎస్ నాయకులు మనోజ్, రామకృష్ణ, సామాజిక సేవకురాలు చేపూరి సునీత, మాజీ కాలనీ అధ్యక్షుడు కృష్ణ, గంజి వెంకటేశం, శ్రీశైలం, రాణి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.